పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి

● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల డిమాండ్లను నెరవేర్చాలి ● విద్య, ఉద్యోగ, చట్ట సభల్లో మా వాటా మాకు ఇవ్వాలి ● రాజ్యాంగ బద్ధమైన హక్కులు కాపాడాలి ● ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి ● చట్ట సభల్లో రిజర్వేషన్లు 50% కల్పించాలి ● ప్రధాన నరేంద్రమోడీకి బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: కేంద్రం - రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి విజ్ఞప్తి చేశారు. గురువారం వైద్య ఆరోగ్య శాఖ బి.సి ఉద్యోగుల సంఘం రాష్ట్ర సమావేశాన్ని సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బి.సి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, వాటర్ వర్క్స్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామారావు, అనురాధ గౌడ్ జాతీయ బీసీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్, జి పద్మ రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు, టి. నారాయణ కార్యదర్శి, జగన్ కోశాధికారి, అనిల్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్, వేణు గోపాల్, యాదయ్య, మంజుల, చంద్రశేఖర్, వెంకన్న, సురేష్, శోభలి శ్రీనివాస్,పద్మ, ప్రభాకర్, అనిల్లు, వై శివానందం, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెడతామన్నారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడానికి చట్టపరమైన, రాజ్యాంగ పరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవు. గతంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం, బి సి వ్యతిరేక వైఖరి అవలంభించడం మూలంగానే ప్రమోషన్లలో రిజర్వేషను పెట్టలేదు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సులున్నాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అన్ని పార్టీలతో చర్చిస్తున్నాం. త్వరలోనే బి.సి లకు మంచి రోజులు వస్తాయన్నారు. ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. బి.సి బిల్లు కు మద్దతుగా 14 పార్టీలు మద్దతు ఇచ్చారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ బీసీ వర్గానికి చెందినవారు. బీసీలంతా నరేంద్ర మోడీ పై ఆశలు పెట్టుకున్నారు. నరేంద్ర మోదీ హయాంలో బీసీ ల బిల్లు పెట్టి చరిత్ర సృష్టించాలని కోరారు. లోక్ సభలో 94 మంది బీసీ లోక్ సభ సభ్యులు ఉన్నారు. బీసీలకు ఇచ్చేది భిక్షం కాదు. ఇది రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య హక్కు స్వాతంత్రం వచ్చినప్పుడు బీసీలకు అసెంబ్లీ - పార్లమెంటులో రిజర్వేషన్లు పెట్టకుండా అన్యాయం చేశారు. ఈ 77 సంవత్సరాలు బీసీలకు దక్కవాల్సిన రాజకీయ పదవులు - ఉద్యోగాలు దక్కకుండ పోయాయి. ఉద్దేశపూర్వకంగా ఈ కులాలను అణిచివేస్తున్నారని విమర్శించారు. జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాలలో,స్థానిక సంస్థల ఎన్నికలలో , కేంద్రంలో 27 శాతం నుంచి 50శాతం పెంచాలని, చట్టసభలలో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని అలాగే బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని రాజ్యసభ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు డిమాండ్ చేశారు. రిజర్వేషన్లపై విధించిన గరిష్ఠ పరిమితి 50 శాతంను సుప్రీం కోర్టు తొలగించిందనని ఎలాంటి న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేవనడును బిసి/ ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లను జనాభా ప్రకారం పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ చెల్లుతాయని, 50% గరిష్ఠ పరిమితి కూడా సరికాదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అలాగే 103వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్ లో 50 శాతం గరిష్ఠ పరిమితి తొలగించి ఈడబ్ల్యూఎస్ - లకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించారు. కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. దీనితో రిజర్వేషన్లపై ఉన్న గరిష్ఠ పరిమితి తొలగిపోయింది. రిజర్వేషన్లపై న్యాయపరంగా, చట్టపరంగా, రాజ్యాంగపరంగా యున్న అవరోధాలు తొలగిపోయాయి. కావున వెంటనే బీసీ రిజర్వేషన్లను జనాభా ప్రకారం కేంద్రంలో 27 శాతం నుంచి 50 శాతం పెంచాలని కోరారు. పెంచడానికి కేంద్ర ప్రభుత్వానికి ఏలాంటి అడ్డంకులు లేవు. ఇటీవల ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం రిజర్వేషన్లను 70 శాతంకు జార్ఖండ్ ప్రభుత్వం 71 శాతంకు రిజర్వేషన్లు పెంచారు. ఇతర రాష్ట్రాలు కూడా పెంచడానికి సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణా ప్రభుత్వం కూడా బీసీ రిజర్వేషన్లను 29 శాతం నుంచి 52 శాతంకు పెంచాలని కోరారు. కేంద్రంలోని 72 ప్రభుత్వ శాఖలలో, 245 ప్రభుత్వ రంగ సంస్థలలో 16 లక్షలు ఖాళీలు పెండింగ్లో పెడుతున్నారని కృష్ణయ్య ధ్వజమెత్తారు. ఒక రైల్వే శాఖలో 3 లక్షల 53 వేల ఉద్యోగాలు వివిధ బ్యాంకులలో ఒక లక్ష 30 వేల ఉద్యోగాలు రక్షణ రంగ సంస్థలలో నాలుగు లక్షల 30 వేల ఉద్యోగాలు, ఇలా వివిధ శాఖలలో మొత్తం 16 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నవి. వీటి భర్తీకి చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రిని కోరారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులు రిటైర్ అయిన దశాబ్ద తరబడి భర్తీ చేయకుండా ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. ఒక ఎమ్మెల్యే, ఎంపీ సీటు ఖాళీ ఏర్పడితే ఆరు నెలల లోపు ఎన్నికలు జరపాలని రాజ్యాంగం నిర్దేశిస్తుంది. కాని ఉద్యోగాల ఖాళీల విషయం లో రాజ్యాంగంలో పేర్కొనకపోవడంతో పాలకుల ఇష్టాయిష్టం కు లోనై ఏళ్ల తరబడి భర్తీ చేయకపోవడం తో ప్రభుత్వ పాలనా - అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాల అమలు స్తంభించి పోతుంది. శాఖల ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులు చాలా కీలకమైనవి ఒక అసెంబ్లీ ఎమ్మెల్యే లేకపోయినా ప్రభుత్వం నడుస్తుంది. కానీ ఒక అధికారి డాక్టర్ ఇంజనీర్ లేకపోతే ప్రభుత్వ కార్యకలాపాలు ఎలా నడుస్తాయని ప్రశ్నించారు. పార్లమెంట్ లో బి సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి. కేంద్రం లో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పథకం ప్రకటించాలి. బి సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి. బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలి. బి.సి ల విద్యా- ఉద్యోగ రిజర్వేషన్ల పై యున్న క్రిమిలేయర్ ను తొలగించాలి. బి.సి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలి. హై కోర్టు - సుప్రీంకోర్టు జడ్జిల నియామకాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. ప్రైవేటు రంగం లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. కేంద్రంలో ఖాళీగా యున్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

న్యూఇయర్ వేళ

● వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించిన స్వచ్ఛంద సంస్థ
● ప్రభుత్వాధికారులతో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ

తెలంగాణ బ్యూరోప్రతినిధి: నూతన సంవత్సర వేడుకలను హనుమకొండ కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఒకరికొకరూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం అవినీతి నిర్మూలన కోసం జ్వాలా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్లో జరిగిన వినూత్న కార్యక్రమంలో అధికారులు పాలుపంచుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రభుత్వాధికారులతో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. హన్మకొండ కలెక్టరేట్లో అవినీతికి వ్యతిరేకంగా ప్రభుత్వాధికారుల సంతకాలు సేకరించారు. అవినీతికి వ్యతిరేకంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీశ్ తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహశబరీశ్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వం సరిపడా వేతనం ఇస్తోందని తెలిపారు. అధికారులు మంచి జీతంతో జీవితం గడపాలని సూచించారు. అవినీతిని ప్రోత్సహించొద్దని కలెక్టర్ స్నేహ శబరీశ్ కోరారు. దేశాభివృద్ధికి ప్రథమ శత్రువు ప్రభుత్వాధికారుల అవినీతేనని జ్వాలా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ప్రశాంత్ తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అవినీతి పెరుగుతునే ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలు, అధికారులు, ప్రభుత్వం అవినీతి అంతం కోసం కలిసిరావాలని ప్రశాంత్ పిలుపునిచ్చారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, సర్కిల్-41, GHMC
సంక్షిప్త 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.56/EE/CIR-41/SBZ/GHMC/2025-26, తేది: 01-01-2026
పని పేరు: సివిల్ పనుల సంఖ్య: 1. అంచనా వ్యయం: 4.80 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం : 01-01-2026 మ॥ 3.00 గం॥లకు. డౌన్‌లోడ్ ముగింపు తేది: 05-01-2026 మ॥ 12.00 గం॥లకు. బిడ్ తెరచు తేది: 05-01-2026 మ॥ 12.15 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 41, GHMC, సెల్: 9963550657.

DIPR.RO.No.12926-PP/CL/Advt/1/2025-26 , Dt: 01-01-2026

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-14, GHMC

అందరూ రోడ్డు నిబంధనలు పాటించాలి

● నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు ● అతి వేగం, డ్రంక్ అండ్ డ్రైవ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపరాదు ● సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల జరుగుతున్న ప్రమాదాలు ● రోడ్డు ప్రమాదాల వల్ల అనాథలుగా మారుతున్న కుటుంబాలు ● కొంతమంది శాశ్వత వికలాంగులు అయి రోడ్డున పడే పరిస్థితి ● ప్రతి విద్యార్థి దగ్గరకు రవాణా శాఖ చేరుకోవాలి ● అక్కడ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించాలి ● జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ప్రారంభించిన సందర్భంగా మంత్రి పొన్నం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని, అతి వేగం, డ్రంక్ అండ్ డ్రైవ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల జరుగుతున్న ప్రమాదాలతో కొన్ని కుటుంబాలు అనాథలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఖైరతాబాద్ లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,జెటిసి లు ,డీటీసీ లు ,ఆర్టీఏ సభ్యులు నవీన్ ,సురేష్ లాల్ ఇతర ముఖ్య అధికారులు..ఈ సందర్భంగా రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అధికారులకు స్వయంగా హెల్మెట్ లు బహుకరించిన మంత్రి. అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు పోస్టర్ ,వాహనాల స్టిక్కర్స్ ,విద్యార్థుల అవగాహన బుక్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈరోజు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభం చేసుకున్నాం. జనవరి 1 నుండి 31 జనవరి 2026 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు జరుగుతున్నాయి.

రోడ్డు భద్రత సంవత్సరం పాటు ఉన్నప్పటికీ నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడానికి ఈ కార్యక్రమం నడుస్తుంది కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆధ్వర్యంలో జాతీయ కార్యక్రమం. ఇందులో ప్రజల భాగస్వామ్యం కావాలి..ఇటీవల డీజీపీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ లో అత్యధిక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ తొలగిస్తూనే దానిపై అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులను ,అధికారులను భాగస్వామ్యం చేస్తూ నెల రోజుల పాటు ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేశాం.

ప్రతి విద్యార్థి వాళ్ళ తల్లిదండ్రుల నుండి మేము రోడ్డు నిబంధనలు పాటిస్తాం అని హామీ పత్రం తీసుకోవాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 10 వేలు చేసిన వందల కేసులు నమోదు అవుతున్నాయి. యూటర్న్ పక్కనే ఉందని రాంగ్ రూట్లో వెళ్తున్నారు. ప్రతి విద్యార్థి దగ్గరకు రవాణా శాఖ చేరుకోవాలి. అక్కడ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించాలి మనం చేసే ప్రయత్నంలో ఒక్క ప్రాణం రక్షించబడ్డ మనకు సంతృప్తి ఉంటుంది. యావత్ రాష్ట్ర యంత్రాంగం ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. ఉదయం యాదగిరిగుట్ట లో కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ రిలీజ్ చేశాం. తల్లిదండ్రులు ఇంటి దగ్గర ఉన్న కుటుంబ సభ్యులను జ్ఞాపకం చేసుకొని వాహనాలు నడపాలి. రాష్ట్రం లో 1000 మంది రవాణా శాఖ అధికారులు ఉంటే కోటి 80 లక్షల వాహనాలు ఉన్నాయి.. అందరూ వారికి వారుగా నిబంధనలు పాటించాలి. నిబంధాలు పాటించని వాటిపై కఠినంగా వ్యవహరిస్తున్నాం.. లైసెన్స్ లు రద్దు చేస్తున్నాం. యూనిసెఫ్ సూచనలతో పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. రవాణా శాఖ అధికారులు ప్రతి ఒక్కరు మీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు ఏర్పాటు చేయాలి..నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు. ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశలో పని చేద్దాం. ఇది సామాజిక బాధ్యతగా అందరూ నిబంధనలు పాటించాలి. ఎవరో చేసిన తప్పుకు ఇతరులు అమాయకులు ప్రమాదాల్లో బలి అవుతున్నారు. రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో మీడియా విస్తృతంగా అవగాహన కల్పించాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

బీజేపీకి అగ్ని పరీక్షే

● తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో అంతంతమాత్రంగానే బీజేపీ ● మున్సిపల్ ఎలక్షన్స్‌లో సత్తా చూపిస్తామన్న రాష్ట్ర నేతలు ● 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్స్‌కు త్వరలో ఎన్నికలు ● కమల దళానికి సవాల్‌గా మారనున్న ఎన్నికలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ కమలం పార్టీకి అగ్ని పరీక్ష ఎదురు కాబోతోందా? ఇన్నాళ్లు ఒక ఎత్తు, ఇక నుంచి మరో ఎత్తు అని డైలాగ్స్ చెప్పడం కాదు, చేసి చూపించండని పార్టీ పెద్దలు రాష్ట్ర నాయకులకు సీరియస్‌గా చెప్పారా? ప్రత్యేకించి బీజేపీ ప్రజా ప్రతినిధులకు రాబోయే రోజులు సవాల్‌గా మారబోతున్నాయా? ఏ విషయంలో అంత సీరియస్‌గా ఉన్నారు పార్టీ పెద్దలు? ఎందుకలా? తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ ఘోరమైన ఫలితాలు వచ్చాయి. కనీసం ఆరు శాతం గ్రామాల్ని కూడా గెల్చుకోలేక, కొన్ని చోట్ల అసలు పార్టీ జెండా పట్టుకునే వాళ్ళు లేక ఒక రకమైన ఇబ్బందికర వాతావరణం ఏర్పడింది. గతంలో కంటే ఎక్కువ సీట్లు గెల్చుకున్నామని రాష్ట్ర నాయకులు సంబరపడ్డారు. కానీ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం సంపాదించాలని ఉవ్విళ్లూరుతున్న పార్టీకి మరీ అంత అల్ప సంతోషమైతే ఎలాగన్నది ఎక్కువ మంది ప్రశ్న.అదే ప్రశ్న బీజేపీ పెద్దలు వేస్తే ఇప్పుడు ఎన్నికలు జరిగింది గ్రామాల్లో, మనకు పట్టణాల్లో ఫుల్ పట్టుంది, రేపు మున్సిపల్ ఎన్నికల్లో చూస్కోండి మా తడాఖా అన్నారట కొందరు తెలంగాణ నేతలు. ఆ మాటనే గుర్తు చేస్తూ ఇక చూపండి మీ సత్తా ఎంతోనని ఢిల్లీ పెద్దలు అంటున్నట్టు సమాచారం. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. మొత్తం 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్స్‌కు ఎన్నికలు జరగబోతున్నాయి. అవి పార్టీ సింబల్స్ మీదే జరుగుతాయి కాబట్టి అన్ని ప్రధాన పక్షాలకు సవాలే. మిగతా వాటి సంగతి ఎలా ఉన్నా పట్టణ పార్టీ ముద్ర ఉన్న బీజేపీకి ఇది నిజంగా అగ్ని

పరీక్షేనని అంటున్నారు. పంచాయతీ ఎన్నికల్లో అంటే సరేనని సర్దిచెప్పుకోవచ్చుగానీ. మున్సిపాలిటీల్లో కూడా పనితీరు సరిగా లేకపోతే కేడర్‌లో నైతిక స్థైర్యం దెబ్బతింటుందని, రేపు అసెంబ్లీ ఎన్నికలకు వాళ్ళని సిద్ధం చేయడం కష్టమవుతుందన్న అభిప్రాయం పార్టీలోనే వ్యక్తం అవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ తన ఉనికి చాటు కోవాలంటే ప్రధానంగా మున్సిపల్ కార్పొరేషన్స్‌లో పాగా వేయగలగాలన్నది ఎక్కువ మంది అభిప్రాయం. గత ఎన్నికల్లో కరీంనగర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్స్‌లో పార్టీ మంచి ఫలితాలు సాధించింది. అలాగే పార్టీ ఎంపీలకు కూడా తమ పరిధిలోని కార్పొరేషన్స్‌లో పాగా వేయడం ప్రెస్టీజ్ ఇష్యూగా మారబోతోంది. బండి సంజయ్‌కి కరీంనగర్, ధర్మపురి అరవింద్‌కు నిజామాబాద్, డీకే అరుణకు మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్స్ అగ్నిపరీక్షేనని అంటున్నారు పొలిటికల్ పరిశీలకులు. మూడు చోట్ల పార్టీకి పట్టున్నందున ఆయా కార్పొరేషన్లలో జెండా ఎగరేయగలిగితేనే పార్టీకి కూడా గౌరవప్రదంగా ఉంటుందన్నది విస్తృతాభిప్రాయం. మహబూబ్‌నగర్‌లో అంతకు ముందు బీజేపీ ఎమ్మెల్యే ఉన్నారు. ఇక నిజామాబాద్‌లో అయితే సిట్టింగ్ శాసనసభ్యుడు బీజేపీనే. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బండి సంజయ్ కొద్ది ఓట్ల తేడాతో గత ఎన్నికల్లో ఓడిపోయారు. ఆ తర్వాత ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి అయ్యారు అది వేరే సంగతి. ఈ పరిస్థితుల్లో ఆ మూడు కార్పొరేషన్స్‌ని కైవసం చేసుకుంటేనే పార్టీ గౌరవం నిలబడుతుందని కాషాయ వర్గాలే మాట్లాడుకుంటున్నాయి. అందుకో ఉదాహరణ కూడా చెబుతున్నారు. కేరళలో తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌నే కైవసం చేసుకున్నప్పుడు ఇక్కడ గెలవలేమా అన్నది కేడర్ క్వశ్చన్. ఇక మిగతా మూడిటి విషయానికొస్తే మంచిర్యాల, రామగుండంలో అంతో ఇంతో ప్రభావం చూపగలిగినా, కొత్తగూడెంలో నామ మాత్రమే. అందుకే కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో గెలవడం అన్నది పార్టీ ప్రజాప్రతినిధులందరికీ ప్రతిష్ఠాత్మకమేనన్న అభిప్రాయం బలపడుతోంది. ఇక మున్సిపాలిటీల విషయానికి వస్తే బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనే నిర్మల్ మున్సిపాలిటీ ఉంది. ఇక మిగతా ఎమ్మెల్యేలకు కూడా తమ పరిధిలోని మున్సిపాలిటీలను గెల్చుకోవడమన్నది నిజంగా సవాలేనంటున్నారు పరిశీలకులు. మొత్తంగా చూస్తే బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లో 45 దాకా మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్స్ ఉన్నాయి. వీటిలో ఎన్నిటిని కాషాయ దళం స్వాధీనం చేసుకోగలుగుతుందన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో జరుగుతున్న చర్చ.

This advertisement is for information purposes only and neither constitutes an offer or an invitation or a recommendation to purchase, to hold or sell securities nor for publication, distribution or release directly or indirectly outside India. This is not an announcement for the offer document. All capitalized terms used herein and not defined herein shall have the meaning assigned to them in the letter of offer dated December 08, 2025 (the '**Letter of Offer**' or '**LOF**') filed with the Stock Exchanges, namely BSE Limited ("**BSE**"), National Stock Exchange of India Limited ("**NSE**", together with BSE, the "**Stock Exchanges**") and the Securities and Exchange Board of India.

Please scan this QR code to view the Letter of Offer

NACL INDUSTRIES LIMITED

NACL Industries Limited ("**Company**" or "**Issuer**") was originally incorporated as 'East India Finance Limited', a public limited company under the Companies Act, 1956, pursuant to a certificate of incorporation issued by the Registrar of Companies, West Bengal at Calcutta on November 11, 1986. Further, the name of our Company was changed to "Chem Agro International Limited", and a fresh certificate of incorporation consequent upon change of name was issued on January 11, 1993 by the Registrar of Companies, West Bengal at Calcutta. Subsequently, the name was changed to "Nagarjuna Agrichem Limited" and a fresh certificate of incorporation consequent upon change of name was issued on September 26, 1996 by the Registrar of Companies, Andhra Pradesh at Hyderabad. Finally, the name of our Company was changed to "NACL Industries Limited", and a fresh certificate of incorporation reflecting the new name was issued on September 4, 2017 by the Registrar of Companies, Telangana at Hyderabad. For details in relation to the changes in name and registered office of our Company, refer to "***General Information***" beginning on page 50 of the Letter of Offer.

Registered Office and Corporate Office: Plot no.12-A, C-Block, Lakshmi Towers, No.8-2-248/1/7/78, Nagarjuna Hills, Panjagutta, Hyderabad, Telangana, India, 500082 | **Tel**: +91 7836094227 | **Contact Person**: Satish Kumar Subudhi, Company Secretary and Compliance Officer
E-mail: info@nacl.murugappa.com | **Website**: www.naclind.com | **Corporate Identity Number**: L24219TG1986PLC016607

PROMOTER OF OUR COMPANY: COROMANDEL INTERNATIONAL LIMITED

ISSUE OF UP TO 3,25,01,851 FULLY PAID-UP EQUITY SHARES OF FACE VALUE OF ₹1 EACH OF OUR COMPANY (THE "RIGHTS EQUITY SHARES") FOR CASH AT A PRICE OF ₹76.70 PER EQUITY SHARE (INCLUDING A PREMIUM OF ₹75.70 PER RIGHTS EQUITY SHARE) ("ISSUE PRICE") AGGREGATING UP TO ₹24,928.92 LAKHS ON A RIGHTS BASIS TO THE ELIGIBLE EQUITY SHAREHOLDERS OF OUR COMPANY IN THE RATIO OF 5 (FIVE) RIGHTS EQUITY SHARE FOR EVERY 31 (THIRTY-ONE) FULLY PAID-UP EQUITY SHARES OF ₹1 EACH OF OUR COMPANY ("EQUITY SHARES") HELD BY THE ELIGIBLE EQUITY SHAREHOLDERS ON THE RECORD DATE, THAT IS ON FRIDAY, DECEMBER 12, 2025 ("RECORD DATE") (THE "ISSUE"). FOR FURTHER DETAILS, PLEASE REFER TO "TERMS OF THE ISSUE" ON PAGE 88 OF THE LOF.

BASIS OF ALLOTMENT

The Board of Directors of NACL Industries Limited wishes to thank to all its Equity Shareholders and investors for their response to the Issue, which opened for subscription on Monday, December 22, 2025 and closed on Tuesday, December 30, 2025 ("**ASBA**").

Out of the total 9,916 Applications for 64,500,791 Rights Equity Shares, 674 Applications for 483,912 Rights Equity Shares were rejected due to technical reasons as disclosed in the Letter of Offer.

The total number of valid Applications received were 9,242 for 64,016,879 Rights Equity Shares, which was 196.96 % of the issue size. In accordance with the Letter of Offer, the Basis of Allotment was finalized on Wednesday, December 31, 2025 by the Company in consultation with NSE, Designated Stock Exchange, and Kfin Technologies Limited, the Registrar to the Issue. The Securities Issue Committee (as duly constituted and authorised by the Board of Directors of the Company) at their meeting held on Wednesday, December 31, 2025 passed a resolution and allotted 32,501,851 Rights Equity shares to successful applicants. All valid application after technical rejection have been considered for allotment. In the issue, no Rights Equity shares have been kept in abeyance.

1. The breakup of valid applications received through ASBA (after technical rejection) is given below.

Category	Applications Received		Rights Equity Shares Applied for			Rights Equity Shares allotted		
	Number	%	Number	Value (₹)	%	Number	Value (₹)	%
Eligible Equity Shareholders	9,710	97.92%	64,084,959	4,915,316,355.30	99.36%	32,403,088	2,485,316,849.60	99.70%
Renouncees	206	2.08%	415,832	31,894,314.40	0.64%	98,763	7,575,122.10	0.30%
Total	**9,916**	**100.00%**	**64,500,791**	**4,947,210,669.70**	**100.00%**	**32,501,851**	**2,492,891,971.70**	**100.00%**

2. Information regarding applications received (including ASBA application received)

	No. of valid Applications received	No. of Shares under valid Applications	No. of Rights Equity Shares accepted and allotted against Rights Entitlement (A)	No. of Rights Equity Shares accepted and allotted against Additional Rights Equity Shares applied (B)	Total Rights Equity Shares accepted and allotted (A+B)
Eligible Equity Shareholders	9,036	63,601,047	30,059,830	2,343,258	32,403,088
Renouncees*	206	415,832	98,763	0	98,763
Total	**9,242**	**64,016,879**	**30,158,593**	**2,343,258**	**32,501,851**

**The Investors (identified based DP ID & Client ID) whose names did not appear on the list eligible equity shareholder as on the Record Date and who held the Right Entitlement (RE) as on Issue closing Date and have applied for the issue are considered as Renouncees.*

Intimations for Allotment/ refund/ rejection cases: The instruction for unblocking of funds in case of ASBA Applications were issued to Self-Certified Syndicate Bank (SCSBs) on Wednesday, December 31, 2025. The dispatch of Allotment Advice cum Unblocking Intimation to the investors, as applicable, commenced on Thursday, January 01, 2026 and has been completed on Thursday, January 01, 2026. The listing application was filed with NSE and BSE on Wednesday, December 31, 2025 and subsequently the listing approvals were received on Thursday, January 01, 2026. The credit of Rights Equity Shares in dematerialized form to respective demat accounts of Allotees was completed on Thursday, January 01, 2026. For further details, see "***Terms of the Issue – Allotment Advice or Refund/ Unblocking of ASBA Accounts***" on page 107 of the Letter of Offer. Pursuant to the listing and trading approvals granted by NSE and BSE, the Rights Equity Shares Allotted in the Issue is expected to commence trading on NSE and BSE with effect from Friday, January 02, 2026.

INVESTORS MAY PLEASE NOTE THAT THE RIGHTS EQUITY SHARES CAN BE TRADED ON THE STOCK EXCHANGES ONLY IN DEMATERIALISED FORM.

Disclaimer Clause of NSE (THE DESIGNATED STOCK EXCHANGE): It is to be distinctly understood that the permission given by NSE should not in any way be deemed or construed that the Letter of Offer has been cleared approved by NSE nor does it warrant, certify or endorse the correctness or completeness of any of the content of the Letter of Offer. The Investors are advised to refer to the Letter of Offer for the full text of disclaimer clause of the NSE under heading "***Other Regulatory and Statutory Disclosure - Disclaimer Clause of NSE***" of page 85 of the Letter of Offer.

Disclaimer Clause of BSE: It is to be distinctly understood that the permission given by BSE should not in any way be deemed or construed that the Letter of Offer has been cleared or approved by BSE Limited, nor does it certify the correctness or completeness of any of the content of the Letter of Offer. The Investor are advised to refer to the Letter of Offer for the full text of disclaimer clause of the BSE under heading "***Other Regulatory and Statutory Disclosure - Disclaimer Clause of BSE***" of page 85 of the Letter of Offer.

The Investor may contact the Registrar to the issue in case of any query(ies)/grievance(ies) including credit of right equity shares and contact respective Self-Certified Syndicate Banks (SCSBs) for any query regarding unblocking of funds.

REGISTRAR TO THE ISSUE	COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER
KFIN Technologies Limited 301, The Centrium, 3rd Floor, 57, Lal Bahadur Shastri Road, Nav Pada, Kurla (West), Kurla, Mumbai, Maharashtra, India, 400070. **Tel. No.**: 91-40-67162222/18003094001 **Email**: nacl.rights@kfintech.com **Website**: www.kfintech.com **Contact Person**: M Murali Krishna **SEBI registration no.**: INR000000221	**NACL Industries Limited** Plot No. 12-A, C-Block, Lakshmi Towers, NO.8-2-248/1/7/78, Nagarjuna Hills, Panjagutta, Hyderabad, Telangana, India, 500082. **Telephone**: +91- 7836094227 **E-mail**: info@nacl.murugappa.com **Website**: https://naclind.com/ **Corporate Identity Number**: L24219TG1986PLC016607

THE LEVEL OF SUBSCRIPTION SHOULD NOT BE TAKEN TO BE INDICATIVE OF EITHER THE MARKET PRICE OF THE EQUITY SHARES OR THE BUSINESS PROSPECTS OF THE COMPANY.

For **NACL INDUSTRIES LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
Satish Kumar Subudhi
Company Secretary and Compliance Officer

Date: January 01, 2026
Place: Hyderabad

NACL Industries Limited has filed Letter of Offer dated December 8, 2025 with Stock Exchanges. The Letter of Offer is available on the website of the Company at https://naclind.com/, on the Stock Exchanges i.e. BSE Limited at www.bseindia.com and NSE at www.nseindia.com and the website of the Registrar at www.kfintech.com. Potential investors should note that that investment in equity shares involves a degree of risk and are requested to refer to the Letter of Offer filed with Stock Exchanges, including the section titled "***Risk Factors***" beginning on page 22 of the Letter of Offer.

This announcement has been prepared for publication in India and not be released in the United States. This announcement does not constitute an offer or sale of securities in any jurisdiction, including the Unites States, and any securities described in this announcement may not be offered or sold in the United States and will not be, registered under the US Securities Act of 1933, as amended (the '**U.S. Securities Act**'). The Rights Entitlements and the Rights Equity Shares have not been, and will not be, registered under the U.S. Securities Act and may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and applicable state securities laws. Accordingly, the Rights Equity Shares are only being offered and sold in "Offshore Transactions" as defined in, and in reliance on, Regulation S under the U.S. Securities Act to eligible equity shareholders, located in jurisdictions where such offer and sale is permitted under the laws of such jurisdictions. The offering to which the Letter of Offer relates is not, and under no circumstances is to be construed as, an Offering of any Rights Entitlements or Rights Equity Shares for sale in the United States or as a solicitation therein of an offer to buy any of the said securities. Accordingly, you should not forward or transmit the Letter of Offer into the United States at any time.

Adfactors 656/25